ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
సోమవారం । 20 । అక్టోబరు । 2025 పేజీలు 4



## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

2

# నిబంధనలకు నీళ్లు

3




# దీపావళి శుభాకాంక్షలు

2



# నిబంధనలకు నీళ్లు

## ఊరు మధ్యలోనే టపాసుల దుకాణాలు

### కనీస జాగ్రత్తలు పాటించని దుకాణదారులు...



-కొరవడిన అధికారుల పర్యవేక్షణ...

నాగిరెడ్డిపేట్,అక్టోబర్19(ప్రజాజ్యోతి): టపాసుల దుకాణాల ఏర్పాటులో నిబంధనలు తుస్సుమంటున్నాయి.నాగిరెడ్డి పేట్ మండలంలో దీపావళి పండుగకు ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల ఏర్పాటులో నామ మాత్రంగా మారాయి.అనుమతులు ఒక చోట నిర్వహణ మరొక చోట అధికారులు 'మామూలు'గా వ్యవహరిస్తుండడం వల్లే జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు అవుతున్నాయన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ప్రమాదం జరగకుండా పాటించాల్సిన నిబంధనలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేసారు. జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఏటు వైపు నుంచి ప్రమాదం దూసుకొస్తుందోని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఊరి బయట దుకాణాలను నెలకొల్పాల్సి ఉండగా,మండల కేంద్రంలోనే వీటిని ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనలివి..

టపాసుల దుకాణానికి ఫైర్ శాఖతోపాటు పోలీసు,రెవెన్యూ శాఖల అనుమతి తప్పనిసరి.ప్రతీ దుకాణంవద్ద ఫైర్ ఎక్స్‌టెన్షనల్ (అగ్నిమాపక పరికరాలు) తప్పనిసరిగా ఉంచాలి,దుకాణాల వద్ద నీటి డ్రమ్ములు ఉంచాలి.నాలుగు పాడి ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాలను జనావాసాల మధ్య ఏర్పాటు చేయరాదు.

### నిబంధనలు అతిక్రమించి

టపాసుల దుకాణాల వద్ద డ్రమ్ములు,నీళ్లు లేవు. పొడి ఇసుక జాడే లేదు.దుకాణాల మధ్య దూరాన్ని పాటించకుండా దగ్గర దగ్గర దుకాణాలను ఏర్పాటు చేసి టపాసులు విక్రయిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న టపాసుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు..ఇట్టి విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా బస్టాండ్ ప్రాంతంలో అనుమతి ఇచ్చినట్లు పంచాయితీ కార్యదర్శి పేర్కొన్నారు.అదేవిధంగా ఊరుబయట అనుమతులు ఇచ్చినట్లు అగ్నిమాపక అధికారులు సూచించారు.రెండు చోట్ల కాకుండా జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు చేయడంతో చిన్న లోపం సంభవించిన భారీ నష్టంతో చవిచూడాల్సి ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు.

# సభ్య సమాజం..సిగ్గుపడేలా

సదాశివనగర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)

ఎటువైపు దీని గమనం.. ఎందాక ఈ పయనం..! పెరిగింది పైశాచికత్వం – మరిచింది మానవత్వం! ఏది ఏమైనా తిరిగి రాదు ఆ వీరుడి ప్రాణం.. ఇకనైనా మారాలి ఈ జనం (మనం).. నిజామాబాద్ నగరం నడిబొడ్డున శుక్రవారం జరిగిన కానిస్టేబుల్ ప్రమోద్ దారుణ హత్య కు గురికావడం తీవ్ర విచారకరం. ఈ హత్యోదంతం సమాజాన్ని కలిచివేసింది. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ను కత్తితో పొడిచిన దుండగుడు పాత నేరస్తుడు రియాజ్ చేసిన నేరం మానవత్వాన్ని బాధ్యతలను మరోసారి ఎత్తిచూపింది. ప్రాణం పోతున్న అందరు చూస్తున్నారు తప్ప పట్టనట్టు సాయానికి ఏ ఒక్కరు ముందుకు రాలేరు. ఆపద వస్తే పోలీసులు కావాలి.. వెంటనే పోలీసులు రావాలి. అలాంటి పోలీసులకు ప్రాణాపాయస్థితి వస్తే మాత్రం చోద్యం చూడాలి. జనాల కోసం ప్రాణాలు ఇచ్చే పోలీసు పోలీస్ ప్రాణాలు పోతుంటే జనాలు చోద్యం చూశారు. ఆపద ఏదైనా ఆదుకునేది పోలీసు.. జనం ఫోన్ కొడితే పరిగెత్తుకొచ్చేది పోలీస్ అలాంటి పోలీసు రక్త మోడుతుంటే ఆదుకోని జనాలు.. పోలీస్ ప్రాణం పెనుగులాటలో ఉంటే ఫోన్లో వీడియో తీశారు తప్ప ఏ ఒక్కరు ముందుకు వచ్చి అడ్డుకోలేదు.

### ఆదుకున్నది పోలీసే..

మోపాల్ మండలం ఎస్సై సుస్మిత జనం గుమిగూడి ఉండడాన్ని చూసి ఆగారు. తన వాహనంలో ఎక్కించుకొని ఆసుపత్రికి తీసుకెళ్లగా మార్గమధ్యంలో కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందారు. సమాజానికి భద్రత కల్పిస్తున్న తమకే ఆపదలో సహాయం చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం దురదృష్టకరం. రౌడీ షీటర్ రియాజ్ ను పట్టుకొని తగిన శిక్ష విధించాలని, అమరుడైన కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం చేయాలి

## రైఫిల్ షూటింగ్ లో సత్తా చాటిన విద్యార్థిని.




భిక్కనూరు మండల లోని జంగంపల్లి గ్రామానికి చెందిన పీరం అక్షిత రైఫిల్ షూటింగ్ కం సెలక్షన్ అండర్ 17 విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ విజయ్ శేఖర్ ఫిజికల్ డైరెక్టర్ అబుజాపురానిక్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకుంది.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ పోటీలు నాంపల్లిలోని మదీనా పబ్లిక్ స్కూల్లో ఈనెల 16 నుంచి 18 వరకు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు హుస్సేన్, సహస్ర,నిరంజన్ రెడ్డి, జీవన్ జ్యోతి లు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు రామేశ్వర్ పల్లి విద్యార్థిని ఎంపిక



బిక్కనూరు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

భిక్కనూరు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నందిని భారతీయ అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో)సందర్శనకు ఎంపికైంది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, డీఈఓ సిద్ధరాంరెడ్డి ల ఆధ్వర్యంలో ఇస్రో సందర్శనకు వెళ్తున్నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనాథ్ తెలిపారు.తమ పాఠశాల విద్యార్థికి ఇటువంటి గొప్ప అవకాశం దక్కడం పట్ల పాఠశాల యాజమాన్య సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థిని నందిని మాట్లాడుతూ... ఇంత గొప్ప అవకాశం లభించడానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం చాలా ఉందని,ముఖ్యంగా రాజు,సరితలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అంగడిబజార్లో వెలిసిన బాణసంచా దుకాణాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో అంగడిబజార్‌లో దీపావళి పండుగను పురస్కరించుకొని ఆరు బాణసంచా దుకాణాలను వెలిశాయి. అధికారుల అనుమతితో బాణాసంచా దుకాణాలు ప్రారంభించారు. పండుగ సీజన్ ప్రారంభమవడంతో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా బాణాసంచాలు కొనుగోలు చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు బాణాసంచా దుకాణాలను సందర్శించి, వ్యాపారులు అగ్ని ప్రమాద నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దుకాణాల వద్ద అగ్ని నివారణ పరికరాలు, నీటి బిందెలు, ఇసుక సంచులు తప్పనిసరిగా ఉంచాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలని హెచ్చరించారు.దీపావళి సందర్భంగా ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొని, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. అంగడిబజార్ కేంద్రం మొత్తం దీపాలతో, రంగుల బాణాసంచా వెలుగులతో కాంతులీనుతూ పండుగ వాతావరణంలోమునిగిపోయింది.





## మాజీ ప్రభుత్వ విప్ కి ఆహ్వాన పత్రిక

భిక్నూరు అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)

భిక్నూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోల్కొండ మంజుల రాములు ఆదివారం హైదరాబాదులో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ ని కలిసి, వారి పుత్రుడి వివాహానికి హాజరు కావలసిందిగా ఆహ్వాన పత్రిక ఇచ్చిఆహ్వానించడం జరిగింది.

# పిచ్చికుక్క స్వైర విహారం

## పలువురిని కరిచిన ...



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం పిచ్చికుక్క సైరా విహారం చేసి పలువురిని గాయపరిచింది. చెడు రాజేందర్ పాడి గేదెను కుక్క కరవడంతో గాయాలయిందని బాధితుడు తెలిపారు. అలాగే సిరికొండకు చుట్టాల మార్గం వచ్చిన కొండూరు గ్రామానికి చెందిన 3సంవత్సరాల అద్వితీన్ పిచ్చికుక్క దాడి చేసి కరిచిందని కుటుంబ సభ్యులు తెలిపారు బాలుని నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు చెప్పారు. అలాగే ఇంకా ఇద్దరిని కరిచినట్టు గ్రామస్తులు తెలిపారు. ఆంధ్ర నుండి వచ్చి మేస్త్రిరి పనిచేసుకుంటున్న ఆయనను కరిచినట్టు గ్రామస్తులు తెలిపారు. ఒకేరోజు ముగ్గురు మనుషుల్ని ఒక పాడి గేదెను కలవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఎక్కడి నుంచి ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయానికి గురవుతున్న సిరికొండ గ్రామ ప్రజలు. పంచాయతీ అధికారులు స్వైర విహారం నియంత్రణ మార్గాలు చేపట్టడంలో విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుక్కలు సాధారణంగా ఆహారం కోసం లేదా పరిసరాలు మాంసాహారం అందుబాటులో ఉండడంతో రోడ్డుపై సంచారం పెరుగుతుంది వాహనదారులపై పిల్లలపై పాడి గేదెలపై లేక దూడలపై దాడులు జరుగుతున్నాయి. సిరికొండలో వీధి కుక్కల స్వైర విహారం ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా రాత్రి పగలు తేడా లేకుండా వీధులలో గుంపులుగా తిరుగుతూ పిల్లలు మహిళలు వృద్ధులు వాహనదారులు పాదాచారులపై దాడులు చేస్తుండడం భయంధారులకు కారణమవుతుంది. అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు విన్నవించిన చెవి మూసుకున్నట్టు చెవిటిపాము వలె ఉంటున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి కోతులు కుక్కలపై గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న రెండు రోజులు మూడు రోజుల్లో చేస్తామని చెపుతున్నారు తప్ప కానీ పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఉన్న గ్రామ అభివృద్ధి కమిటీ మంచి పనులను చేశారని గుర్తు చేసుకున్నారు. గ్రామపంచాయతీ అధికారులు  గ్రామ అభివృద్ధి కమిటీ వారు కోతుల కుక్కల తగు చర్యలు చేపట్టాలని గ్రామ తెలిపారు.

## కానిస్టేబుల్ హత్య ఘటనపై తీవ్ర ఆందోళన

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)
భారతీయ జనతా పార్టీ సిరికొండ ఆధ్వర్యంలో ఆదివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసి హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. మానవత్వం అనే విలువలను మర్చిపోయి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సంఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బందే ఇప్పుడు భద్రత కోల్పోతున్నారు అంటే ప్రజల పరిస్థితి ఏంటి అన్నది అర్థం చేసుకోవాలి. ఈ ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. బాధిత కుటుంబానికి కనీసం 1 కోటి ఎక్స్గ్రేషియా (సానుభూతి నిధి) ప్రకటించి, కుటుంబానికి ప్రభుత్వం భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. పోలీసులు అధైర్యపడకూడదు. భారతీయ జనతా పార్టీ మీతో నిలబడుతోంది. ఈ ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో చౌటుపల్లి ప్రభాకర్, పోతుగంటి మధు, తలకట్ల గంగారెడ్డి, కనగందుల గోపి, బచ్చు మారుతి, కామాని కిరణ్, వావిలాల అజయ్ కుమార్, వడ్డెన్న, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి  అమ్మవారికి బోనం



రెంజల్, అక్టోబర్, 19( ప్రజాజ్యోతి ) :  రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఆదివారం రోజునా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా దీపావళి పండగ కంటే ముందు ఈ లక్ష్మి పండగను జరుపుకుంటామని, ఈ బోనాలను గ్రామంలోని ప్రధాన విధుల గుండా తీసుకెళ్లి డప్పు చప్పుళ్లతో, లక్ష్మి మాత అమ్మవారికీ సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ సభ్యులు, కంఠం గంగారాం, నగేష్,సంతోష్, సాయిలు,శంకర్, గ్రామ పెద్దలు నందకుమార్, సాయిలు, నితిన్, భూమేష్, మధు, రాజు, సాయిలు,పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సౌరభం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)




విద్యుద్దీపాల కాంతులను వద్దని,
మట్టి ప్రమిదలతో ఇంటిని అలంకరిద్దాం,
అమ్మవారి కన్నుల్లో వెలుగు జ్యోతులు,
కాంతిమయంగా చూసి ఆనందిద్దాం.

కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా,
మట్టి దీపాలలో జ్యోతులు వెలిగిద్దాం,
పూరి గుడిసెల్లో అమావాస్య చీకట్లు మాయమై,
వెలుగు పుష్పాలతో  విరాజిల్లెను ఆకాశం

మనం అందించే చిన్న పైకంతో,
ప్రమిదల తయారీ కుటుంబాల ఆకలి తీర్చి,
వారి ఇంటి ముంగిట దీపాల తేజం,
ఈ భవ్య దీపావళి సౌరభం చిగురించేలా చేద్దాం

మహిళలు అబల కాదు, సబల అని చాటిన రోజు,
చెడుపై మంచి జయించిన శుభ దినం,
వెలుగు దివ్వెను ఆర్పే వడివడి గాలిని,
తట్టుకొని, దేదీప్యమానంగా వెలుగుతూ,
కష్టాలు క్షణికమని చాటే దీపావళి జరుపుకుందాం

పెద్దలు, పిల్లలు, పాపలు ఒక్కచోట చేరి,
సంతోషంగా దీపాల వెలుగులో మునిగి,
జరుపుకునే ఈ దివ్య దీపావళి,
మనసును ఆనందంతో నింపే పండుగా మలచుకుందాం

ఈ దీపావళి మీ జీవితంలో చీకట్లను తొలగించి,
కొత్త ఆశల వెలుగులను నింపాలని,
బాణాసంచా లేకుండా, ప్రకృతి సౌందర్యంతో,
కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని,
మీకు, మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక
దీపావళి శుభాకాంక్షలు!

రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
చరవాణి: 9347042218

## పరామర్శ

రెంజల్, అక్టోబర్ 19 ( ప్రజాజ్యోతి): రెంజల్ మండల  మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆదివారం జిల్లా గ్రంధాలయా చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల మాజీ జెడ్పిటిసి నాగభూషణం రెడ్డి మోబిన్ ఖాన్ స్వగృహంలో అయనను పరామర్శించారు. ఆసుపత్రిలో జరిగిన చికిత్స వివరాలను ఆయనను అడిగి  తెలుసుకోని . జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు అంతీరెడ్డి  రాజారెడ్డి మనోధైర్యాన్ని నింపారు.  భగవంతుని ఆశీర్వాదం తో త్వరలోనే ఆయురారోగ్యాలతో కోలుకొని ప్రజలకు మీ యొక్క అమూల్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మండల అధ్యక్షులు నితిన్, ఎంఎల్ రాజు,  కాంగ్రెస్ పార్టీ నాయకులు,  కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు

రెంజల్, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన రైతు  ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రాకేష్  స్వచ్ఛందంగా పెంటకలాన్  వెళ్లే పెద్దవాగు బ్రిడ్జి పనుల మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చిన్నోళ్ల  రాకేష్ మాట్లాడుతూ గతంలో కురిసిన అకాల వర్షానికి పెంటకలన్ పెద్దవాగు బ్రిడ్జి పాడైపోయి  రైతుల రాకపోకలకు అంతరాయం కలడంతో  ఒక రైతుగా రైతు బాధలు, సమస్యలను దృష్టిలో పెట్టుకొని వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో వరి ధాన్యమును తరలించడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులను ఆదుకోవాలని ఉద్దేశం తో తన స్వంత  నిధులతో ట్రాక్టర్ ద్వారా  బ్రిడ్జి పనులకు మరమ్మతులు చేపట్టి రైతుల రాకపోకలకు రవాణా సౌకర్యం కలిగించే విధంగా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. మానవ దృక్పథంతో రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెంట కలన్ పెద్దవాగు బ్రిడ్జి పనుల మరమ్మత్తులు  చేపట్టి  రైతులకు రవాణా సౌకర్యం కల్పించిన ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చిన్నోల రాకేష్ ను రైతులు,  గ్రామ పెద్దలు,  ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చేరికలతో బలపడుతున్న ఆర్మూర్ బిఆర్ఎస్ క్యాడర్

ఆర్మూర్, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి)
ఆర్మూర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మాలిక్ బాబా, మర్కజ్ కమిటీ ప్రెసిడెంట్ ఖలీం,సయ్యద్ అహ్మద్(అంకుల్), అమ్జద్, జాహీద్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారందరికీ పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ అజీమ్,రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

